నమస్తే తెలంగాణ
యాదాద్రి
భువనగిరి

వాతావరణం
గరిష్ఠం 27^0
కనిష్ఠం 14^0

ఆదివారం 31, డిసెంబర్ 2017 ntnews.com ntyadadri.com పేజీలు : 16





చికిత్స పొందుతూ మహిళ మృతి

భూదాన్‌పోచంపల్లి : ఇంటిపై బట్టలు ఆరేస్తుండగా 11 కేవీ వైర్‌తో విద్యుదాఘాతాలనికి లోనయ్యి తీవ్రగాయాలపాలైన మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన లింగాల లాలయ్య భార్య మణెమ్మ ఈ నెల 27న తన ఇంటిపై బట్టలు ఉతికి ఆరేసి వస్తుండగా ఇంటి నిర్మాణం సమయంతో వదిలేసిన ఇనుప చువ్వ ఒకటి ఇంటికి పక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలకు తాకడంతో దానిని పట్టుకోని ఇంటిపై నుండి దిగుతున్న మణెమ్మ రెండు చేతులు పూర్తిగా కాలిపోయాయి. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిని హైదరాబాద్‌లోని ఈసీఎల్‌లోని తులసి దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. అయితే ఆమె చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. మణెమ్మ ఇంటికి రెండు వైపులా విద్యుత్ తీగలు ఉండగా వాటిని తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్నా తొలగించలేదని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే మణెమ్మ మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మణెమ్మకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మణెమ్మ మృతికి కారణమైన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాని పలువురు కోరారు.

గుర్తు తెలియని వాహనం ఢీ : ఒకరు మృతి, మరో వ్యక్తికి గాయాలు




మృతి చెందిన లింగస్వామి

వలిగొండ : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందగా మరోకరికి స్వల్పగాయాలయ్యాయి. ఈ ఘటన వలిగొండ మండలం నాగారం గ్రాయ శివారులోని కమ్మగూడెం సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాపి మేస్త్రీగా పని చేస్తున్న కట్ట లింగస్వామి, మైసోల్ల సత్యంతో కలిసి మేస్త్రి పని కోసం చిట్యాల మండలం ఉరుముడ్లకు వెళ్లి పని ముగించుకొని నాగారం వైపు బైక్‌పై వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో లింగస్వామి అక్కడికక్కడ మృతి చెందగా, సత్తయ్యకు స్వల్పగాయాలయ్యాయి. లింగస్వామి స్వగ్రామం చౌటుప్పల్ మండలం ఆరేగూడెంకు చెందిన వ్యక్తని ఆయన బంధువులు నాగారంలో ఉండడంతో కొన్ని నెలలుగా అక్కడే ఉండి తాపి పని చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఏఎస్సై.కాజామెహినొద్దీన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుండె పోటుతో మాజీ సర్పంచ్ మృతి

రాజాపేట : గుండెపోటుతో బొందుగుల మాజీ సర్పంచ్ గొల్లూరి రాజనర్సయ్య (54) శనివారం హైదరాబాద్, దమ్మాయిగూడెంలో మృతి చెందాడు.



రాజనర్సయ్య (ఫైల్)

రాజనర్సయ్య 2001 నుంచి 2006 వరకు బొందుగుల గ్రామ సర్పంచ్‌గా విధులు కొనసాగించాడు. మాజీ సర్పంచ్ ఆకస్మిక మృతిపై మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మీర్‌పేట్ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మర్ల సిద్ధిఎల్లయ్య, ఎంపీటీసీ అసినొద్దీన్, నాయకులు కంచర్ల గొవర్ధన్‌రెడ్డి, మసిరెడ్డి సురేందర్‌రెడ్డి, కొండూరి స్వామిలు సంతాపం వ్యక్తం చేశారు. నేడు స్వగ్రామం (బొందుగుల)లో అంత్రక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మానవ సంబంధాలను
పెంపొందించే బాధ్యత విద్యార్థులదే

తుర్కపల్లి : అంతరించి పోతున్న మానవ సంబంధాలను పెంపొందించే బాధ్యత నేటి తరం విద్యార్థులదేనని ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగ శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య మాసన్న చెన్నప్ప అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'తల్లిదండ్రులె ప్రత్యేక్ష దైవాలు' అనే అంశంపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులను పూజించి గౌరవించినప్పుడె సమాజంలో ఉన్నత వ్యక్తులుగా గుర్తింపపడతారన్నారు. సమావేశంలో డాక్టర్ చెన్నకిష్టయ్య, ప్రధానోఫాధ్యాయులు జోసప్, పెసరులింగారెడ్డి, స్వామి, వేణు, బాలస్వామి, తదితరులు ఉన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఆత్మకూర్ (ఎం) : సరస్వతీ విద్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆత్మకూరు(ఎం) : నూతన సంవత్సరం వేడుకలను శనివారం మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పంజాల నర్సయ్యగౌడ్, ఐలయ్య, విష్ణు పాల్గొన్నారు.

పడాల విద్యాలయంలో..

తుర్కపల్లి : మండల కేంద్రంలోని పడాల విద్యా సంస్థల్లో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేక్ కట్‌చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

యాదాద్రి

భువనగిరి

వాతావరణం
గరిష్ఠం 27°
కనిష్ఠం 14°

ఆదివారం 31, డిసెంబర్ 2017 | ntnews.com | ntyadadri.com | పేజీలు : 16





అంగన్‌వాడీలకు...

'భగీరథ' నీళ్లు

- ప్రభుత్వ కార్యాలయాలకూ సరఫరా
- కార్యరూపం దాలుస్తున్న సీఎం కేసీఆర్ హామీలు
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు

8



ఇంటింటికీ శుద్ధమైన జలాలు అందించాలన్న బృహత్ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టింది. పనులు చివరి దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది నుంచి నల్లాల ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలకు భగీరథ నీటిని అందించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో 864 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 809 ప్రధాన, 55 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ప్రస్తుతం కేంద్రాలకు వచ్చే పిల్లలు ఇంటి నుంచే నీటిని తెచ్చుకుంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నల్లాల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో నీటి సమస్య తీరనున్నది. ప్రభుత్వ కార్యాలయాలకూ నీటిని సరఫరా చేయనుండడంతో పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు తాగునీటి బాధ తీరనున్నది. ఇంటింటికీ రక్షిత తాగునీటి సదుపాయం కల్పిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హామీ కార్యరూపం దాల్చనుంది. ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి, ప్రభుత్వ కార్యాలయానికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆమె సూచించారు.

-యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ

డిండి ఎత్తిపోతలతో..

ఫ్లోరైడ్‌కు చరమగీతం

- కాంగ్రెస్ నేతలవి అవకాశవాద రాజకీయాలు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం.. జానా, ఉత్తమ్‌కు సవాల్
- మరో వారంలో పూర్తిస్థాయిలో భూసేకరణ పరిహారం చెల్లింపు
- పాగిళ్ల, నంభాపురం ఎత్తిపోతల ఏర్పాటుకు కృషి
- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన మంత్రులు
- అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హరీశ్‌రావు, నాయిని, జగదీష్‌రెడ్డి

8

డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఫ్లోరైడ్‌కు చరమగీతం పాడుతాం. ఒక్క నియోజకవర్గంలోనే ఎక్కువ రిజర్వాయర్లు ఉన్నది దేవరకొండలోనే. రాష్ట్రంలోనే అత్యధిక నీటి నిల్వ ఉన్న ప్రాంతంగా దేవరకొండ కూడా నిలుస్తున్నది. గిరిజన భూములను సస్యశ్యామలం చేసే పొగిళ్ల, నంభాపురం ఎత్తిపోతల ఏర్పాటుకు కృషి చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకంలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పరిహారం నిధులను జనవరి మొదటి వారంలో విడుదల చేస్తాం. ముంపునకు గురవుతున్న ఆవాసాలకు చెందిన బాధితులను ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఆదుకుంటామని మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, నాయిని నర్సింహారెడ్డి, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని.. నిధుల కేటాయింపు విషయంలో చర్చకు సిద్ధమని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ప్రతిపక్ష నేత జానారెడ్డికి సవాల్ విసిరారు.

-దేవరకొండ, నమస్తే తెలంగాణ

కొనసాగుతున్న

అధ్యయనోత్సవాలు

- వేణుగోపాలుడిగా, గోవర్ధనగిరిధారిగా శ్రీలక్ష్మీనరసింహుడు దర్శనం
- కోలాహలంగా ప్రబంధపారాయణాలు

7

ఎస్సీ బస్తీలకు సకల హంగులు

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు

16

ఎస్సీ బస్తీలను అన్ని హంగులతో అభివృద్ధి పర్చాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పలు సమస్యలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులతో మమేకమై ప్రభుత్వ పథకాల అమలు తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మూడు నెలల్లోగా పూర్తి చేయాలన్నారు. పింఛన్లు రావడం లేదని ఎస్సీ కాలనీ మహిళల ఫిర్యాదు మేరకు వయసుతో నిమిత్తం లేకుండా వృద్ధాప్య, ఆర్థిక స్థితి ఆధారంగా పింఛన్లు మంజూరు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

-యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ



అనంతారం గ్రామంలో దళితులతో మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు

You think you're smart ?

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

JUNIOR INTER ENGLISH

GRAMMAR

Correction of sentences

1) One should look after her parents.
2) You have to agree for my proposals,
3) Children below six are prohibited to enter the hall,
4) Each of them were given a gift,
5) I am forty years.
6) They asked me what was my name
7) Your information's are wrong.
8) He has bought expensive furniture's.
9) Children should learn the alphabets with joy.
10) He has deep knowledge's of various fields.
11) The sceneries of Darjeeling are very beautiful.
12) One of my classmates are a doctor.
13) Neither of the girls are absent.
14) North Indians take rotis for the lunch.
15) Every men are responsible for this situation.
16) Neither Parimala nor Nethajiare interested in politics.
17) She is more shorter than her brother.
18) As there are only few students, I can interact with them easily.
19) Everest is the most highest of all the mountains in the world.
20) My all friends are very active.
21) Gandhi is more truthful than any political leader.
22) Eat at least an fruit daily.
23) Suma is an popular anchor.
24) I wait for a hour.
25) Bring five dozens oranges and distribute them to the students.
26) Sun rises in east.
27) When he was trying to explain the problem, his friend disturbs him.
28) They are staying in the same flat for the last many years.
29) How long are you waiting here?
30) He is interested to do a job.
31) They have moved to the new house last week.
32) I am too happy to meet you.
33) The tiffin is very hot to eat.
34) He walks very fastly.
35) We don't hardly believe it.
36) They don't do anything careful.
37) Raghu is my older brother
38) The tiffin is very hot to eat.
39) The police has caught the smugglers.
40) You have to agree for my proposals.
41) Children below six are prohibited to enter the hall.
42) Unity is important between people.
43) The property was divided between the four brothers.
44) I prefer fruits than sweets.
45) He is afraid with darkness.
46) We should not feel superior than others.
47) Either/you must take up a job or start a business.
48) Neither she drinks tea nor coffee.
49) Urban life is as busy like a machine.
50) They asked me that where SBI was.
51) They asked me what was my name.
52) Unless you don't concentrate, you don't understand anything.
53) Each of them were given a gift.
54) This article is made with cotton.
55) The doctor advised him that not to eat oily food.
56) We look forward to meet the minister.
57) Measles are a dangerous disease.
58) Both my Brother-in-laws are working in the USA.
59) Husband and wife should love one another.
60) Keep your surrounding clean.
61) Mouses have spoiled the crop.
62) When I returned back home, I was hungry and tired.
63) I know them for the last many years.
64) The collector discussed about the problems of the villagers.
65) He is not remembering numbers.
66) You have to agree for my proposals.
67) Why does she hate classical music?
68) Students had better to ask questions in the class room.
69) My friends made me to stay there.
70) It is raining since yesterday.
72) Some students come lately to college every day.
73) I reached there before two hours.
74) If cleanliness will be maintained, we will be healthy.
75) We had seen them two weeks ago.
76) The water has overflown the bank in many places.
77) He has hanged his coat to a nail.
78) All banks are kept open from 10.30 am and 4 pm.
79) If she is felicitated, she would have felt happy.
80) He is not an expert in grammar, isn't it?
81) We saw him to do the work.

Missing letters :

1) Va.....ey
2) Sold.....rs
3) Mo.....er
4) Va.....ey
5) Dec.....ving
6) Mano.....vres
7) Cu.....ing
8) Ru.....ish
9) Be.....ar
10) Char.....t
11) Sca.....ered
12) Gla.....e
13) Rec.....ve
14) En.....gh
15) Car.....r
16) No.....algia
17) Mi.....le
18) O.....ur
19) S.....edule
20) Ind.....d
21) Su.....ess
22) Ach.....ve
23) Anc.....nt
24) Tra.....ic
25) B.....uty
26) Lau.....ter
27) N.....ghbour
28) Hu.....y
29) R.....sonable
30) Emi.....ions
31) Spr.....d
32) Br.....thing
33) W.....ght
34) Mosq.....
35) W.....pons
36) Su.....enly

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



37) Fr.....nd
38) Fu.....iture
39) N.....ther
40) Br.....f
41) Sh.....ld
42) Cr.....d
43) Th.....f
44) Gr.....f
45) L.....sure
46) C.....ling
47) S.....ze
48) L.....rels
49) A.....ommodation
50) Th.....der
51) Sy.....able
52) Vill.....n
53) T.....cher
54) Sl.....pless
55) O.....ur
56) Enc.....rage
57) W.....nded
58) Mi.....le
59) D.....th
60) Rigor.....s
61) T.....tion
62) Ro.....ery
63) Tr.....d

key

Correction of Sentences

1. One should look after one's parents
2. You have to agree to my proposals
3. Children below six are prohibited form/against enter the hall
4. Each of them was given a gift
5. I am forty years old
6. They asked me what my name was
7. your information are wrong
8. He has bought expensive furniture
9. Children should learn the alphabet with joy
10. He has deep knowledge of various fields
11. The scenery of Darjeeling is very beautiful
12. one of my classmates is a doctor
13. Neither of the girls is absent
14. North Indians take rotis for lunch
15. Every man is responsible for this situation
16. Neither parimala nor Nethaji is interested in Politics
17. she is shorter than her brother
18. As there are only a few/fewer students, I can interact with them easily
19. Everest is the highest of all the mountains in the world
20. All my friends are very active
21. Gandhi is more truthful than any other political leader
22. Eat at least a fruit daily
23. Suma is popular anchor
24. I wait for all hour
25. Bring five dozen oranges and distribute them to the students
26. The sun rises in the east
27. When he was trying to explain the problem his friend disturbed him
28. They have been staying in the same flat for the last many years
29. Have you been waiting here
30. He is interested in doing a job
31. They moved the new house last week
32. I am very happy to meet you
33. The tiffin is too hot to eat
34. He walks very fast
35. We hardly don't believe it
36. They don't do anything carefully
37. Raghu is my elder brother
38. The tiffin is too hot to eat
39. The police have caught the smugglers
40. you have to agree to my proposals
41. Children below six are prohibited from/against enter the hall
42. Unity is important among people
43. The property was divided among the four brothers
44. I prefer fruits to sweets
45. He is afraid of darkness
46. we should not feel superior to others
47. You must take up either a job or start a business
48. She drinks neither tea nor coffee
49. Urban life is as bury as a machine
50. They asked me where SBI was
51. They asked me what my name was
52. Unless you concentrate, you can't understand anything
53. Each of them was given a gift
54. This article is made of cotton
55. The doctor advised him not to eat oily food
56. We look forward meeting the minister
57. Measles is a dangerous disease
58. Both my brother-in-law are working in the USA
59. Husband and wife should love each other
60. Keep your surroundings clean
61. Mice have spoiled the crop
62. When I returned home, I was hungry and tired
63. I knew/have known them for the last many years
64. The collector discussed the problems of the villagers.
65. He does not remember numbers
66. You have to agree to my proposals
67. Why did she hate classical music
68. Students had better ask questions in the classroom
69. My friends made me stay there
70. It has been raining since yesterday
71. ....
72. Some students come late to college every day
73. I reached there after two hours
74. If cleanliness is maintained, We will be healthy
75. We saw them two weeks ago
76. The water has overflown form the bank in many places
77. He has hung his coat to a nail
78. All banks are kept open form 10.30 am to 4 pm
79. If she had felicitated, she would have felt happy
80. He is not an expert in grammar, Is he?
81. We saw him do the work.

MISSING LETTERS

1.Valley
2. Soldiers
3. Mooter
4. Valley
5. Deceiving
6. Manoeuvres
7. Cunning
8. Rubbish
9. Beggar
10. Chariot
11.Scattered
12. ----
13. Receive
14. Enough
15. Career
16. Nostalgia
17. Middle
18.Occur
19. Schedule
20. Indeed
21. Success
22. Achieve
23. Ancient
24. Traffic
25. Beauty
26. Laughter
27. Neighbour
28. Hurry
29. Reasonable
30. Emissions
31.Spread
32. Breathing
33.Weight
34. Mosque
35.Weapons
36. Suddenly
37.Friend
38. Furniture
39.Neither
40. Brief
41.Should
42. Crowd
43.Thief
44. Grief
45.Leisure
46. Cooling
47.Seize
48. Laurels
49.Accommodation
50. Thunder
51.Syllable
52. Villain
53.Teacher
54.Sleepless
55.Occur
56. Encourage
57.Wounded
58. Middle
59.Death
60. Rigorous
61.Tuition
62. Robbery
63.Trend

45. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఏ తేదీన జరిగాయి?
1) నవంబర్ 8 2) నవంబర్ 9
3) నవంబర్ 10 4) నవంబర్ 7

46. ఐక్యరాజ్యసమితి రూపొందించిన స్వచ్ఛ నగర జాబితాలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన రాష్ట్రం?
1) కేరళ 2) తమిళనాడు
3) ఒడిశా 4) తెలంగాణ

47. భారత అంతరిక్ష విభాగం ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?
1) 1969 2) 1972 3) 1975 4) 1979

48. పీఎస్ఎల్వీలోని ఏదశను 'వికాస్' అని అంటారు?
1) మొదటి 2) రెండో 3) మూడో 4) నాలుగో

49. మొదటి రీయూజబుల్ లాంచ్ వెహికిల్ (ఆర్ఎల్వీ-టీడీ)ను ఇస్రో ఎప్పుడు ప్రయోగించింది?
1) 2016, మే 2) 2016, జూన్
3) 2016, జూలై 4) 2016, ఆగస్టు

50. భారత్ తొలిసారిగా రాకెట్‌ను ఎప్పుడు ప్రయోగించింది?
1) 1963, నవంబర్ 21 2) 1975, ఏప్రిల్ 1
3) 1969, ఆగస్టు 15 4) 1975, ఏప్రిల్ 19

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

2018 కామన్వెల్త్ క్రీడల్లో క్రీడాంశాలు ఎన్ని?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (మణిపూర్‌లో) ఎప్పటి నుంచి ఎప్పటి వరకు నిర్వహించనున్నారు. ?
1) జనవరి 3 నుంచి 5 వరకు
2) జనవరి 3 నుంచి 7 వరకు
3) మార్చి 5 నుంచి 7 వరకు
4) మార్చి 18 నుంచి 22 వరకు

2. జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సు ఎన్నోది?
1) 48 2) 47 3) 46 4) 45

3. ఫిబ్రవరి 14 నుంచి 17 వరకు అంతర్జాతీయ ఖనిజ సదస్సును ఏ నగరంలో నిర్వహించనున్నారు?
1) బెంగళూరు 2) మైసూరు
3) హైదరాబాద్ 4) ముంబై

4. జనవరి 24 నుంచి 26 వరకు అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు ఏ నగరంలో నిర్వహించనున్నారు?
1) ముంబై 2) విశాఖపట్నం
3) చెన్నై 4) హైదరాబాద్

5. కింది వాటిలో ఫిబ్రవరి 22 నుంచి 24 వరకు హైదరాబాద్‌లో ఏ సమావేశాలు జరుగనున్నాయి?
1) పర్యావరణం 2) ఏషియన్
3) జీవవైవిధ్యం 4) ఐటీ కాంగ్రెస్

6. ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఐటీ కాంగ్రెస్ సదస్సు ఎక్కడ నిర్వహించనున్నారు?
1) హెచ్‌ఐసీసీ 2) ఎల్‌బీస్టేడియం 3) హైటెక్‌సిటీ
4) మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రం

7. రాష్ట్రంలో కొత్తగా ఎన్ని లెదర్ పార్క్‌లను ఏర్పాటు చేయనున్నారు?
1) 6 2) 7 3)8 4) 9



8. కామన్వెల్త్ క్రీడలు -2018 ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో జరుగనున్నాయి. ఇందులో ఎన్ని క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు.
1) 20 2) 14 3) 15 4) 18

9. 2017, డిసెంబర్ 28 నాటికి భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడి ఎన్నేండ్లు పూర్తయ్యాయి?
1) 122 2) 133 3) 134 4) 135

10. ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌గా విశ్వనాథన్ ఆనంద్ నిలిచాడు. ఈ టోర్నీని ఏ దేశంలో నిర్వహించారు?
1) ఇరాన్ 2) రష్యా 3) ఇంగ్లండ్ 4) సౌదీ అరేబియా

11. అత్యంత ప్రభావితమైన అమెరికా అధ్యక్షుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నవారు?
1) బరాక్ ఒబామా 2) డొనాల్డ్ ట్రంప్
3) జార్జి బుష్ 4) బిల్‌క్లింటన్

12. 2017లో అత్యధికంగా డెంగీ కేసులు నమోదైన రాష్ట్రం?
1) తమిళనాడు 2) తెలంగాణ



3) మధ్యప్రదేశ్ 4) కర్ణాటక

13. డిసెంబర్ 26న రెండోసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్‌రూపాని ఏ దేశంలో జన్మించారు?
1) మయన్మార్ 2) పాకిస్థాన్
3) బంగ్లాదేశ్ 4) జపాన్

14. వింటర్ ఒలింపిక్స్‌లో 85 రోబో వాలంటీర్లను ఉపయోగించనున్న దేశం?
1) జర్మనీ 2) చైనా 3) దక్షిణ కొరియా 4) జపాన్

15. 2017కు గాను గోల్డెన్ పికాక్ అవార్డు కింది ఏ అంతర్జాతీయ విమానాశ్రయానికి లభించింది
1) రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
2) ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
3) ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం
4) నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం

16. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ రోజున ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 25 2) డిసెంబర్ 26
3) డిసెంబర్ 27 4) డిసెంబర్ 28

17. 2017కు గాను అత్యధిక పారితోషికం అందుకుంటున్న సంగీత దర్శకులతో ఫోర్బ్స్‌రూపొందించిన జాబితాలో అగ్రస్థానంలో ఉన్నవారు?
1) జస్టిన్ బీబర్ 2) బియాన్స్
3) డ్రేక్ 4) డిడ్డీ

18. 2017, డిసెంబర్ 25న బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా ఏ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు?
1) రాయ్‌బరేలి 2) బెనారస్
3) కోల్‌కతా 4) మైసూర్

19. 2018, జనవరి 1న ప్రభుత్వ దవాఖానలో జన్మించిన తొలి బిడ్డకు డిగ్రీ వరకు ఉచిత విద్యను అందించే 'అదృష్ట సరస్వతి' కార్యక్రమం ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నది?
1) తెలంగాణ 2) మధ్యప్రదేశ్
3) హిమాచల్‌ప్రదేశ్ 4) కర్ణాటక

20. జాతీయ పారా స్పోర్ట్స్ ఫౌండేషన్ (పీఎస్ఎఫ్) అధ్యక్షుడిగా నియమితులైనవారు?
1) మురళీకాంత్ పటేకర్ 2) ప్రదీప్ రాజ్
3) సీకే కౌశల్ 4) డీ సర్వేష్‌కుమార్ తివారీ

21. డిసెంబర్ 27న హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా జైరాం ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ రాష్ట్రంలో బీజేపీ గెలిచిన ఎమ్మెల్యే స్థానాల సంఖ్య?
1) 45 2) 46 3) 47 4) 44

22. మేఘాలయా రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య?
1) 34 2) 40 3) 67 4) 60

23. దేశంలో తొలిసారి ఏ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో 'నోటా'ను ప్రవేశపెట్టారు?
1) మధ్యప్రదేశ్ 2) సిక్కిం
3) ఛత్తీస్‌గఢ్ 4) తమిళనాడు

24. రాష్ట్ర ప్రభుత్వం 'జైపూర్ పవర్ ప్లాంట్'ను ఏ జిల్లాలో నిర్మించనున్నది?
1) ఆదిలాబాద్ 2) నిజామాబాద్
3) కరీంనగర్ 4) సిద్దిపేట

25. 2018, జనవరి 1 నుంచి గురుకుల పాఠశాలల్లో 15 వస్తువులను పంపిణీ చేయనున్నారు. ఈ వస్తువుల కోసం ఎంత వెచ్చించనున్నారు?
1) 250 2) 260 3) 270 4) 290

26. కింది వారిలో 'హిట్ రిఫ్రెష్' పుస్తకంతో సంబంధం ఉన్న వ్యక్తి?
1) బిల్‌గేట్స్ 2) టిమ్ కుక్
3) సత్యనాదేళ్ల 4) అనిల్ అంబాని

27. సూర్యుడి పై వాతావరణ అధ్యయనం కోసం ఆదిత్య-1 ఉపగ్రహాన్ని ఏ దేశం ప్రయోగించనున్నది?
1) జపాన్ 2) దక్షిణకొరియా
3) భారత్ 4) జర్మనీ

28. ఏ రాకెట్ సహాయంతో ఇస్రో ఒకేసారి 103 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది?
1) పీఎస్ఎల్వీ సీ-37 2) పీఎస్ఎల్వీ సీ-38
3) పీఎస్ఎల్వీ సీ-39 4) పీఎస్ఎల్వీ సీ-39

29. జింబాబ్వే అధ్యక్షుడిగా రాబర్ట్ ముగాబే ఎన్నేండ్లపాటు పనిచేశారు?
1) 36 2) 37 3) 38 4) 39

30. భారత్ ఇప్పటి వరకు ఎన్ని విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది?
1) 208 2) 209 3) 207 4) 206

31. ప్రపంచ పారా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణపతకం సాధించిన భారత్‌కు చెందిన తొలి ప్లేయర్?
1) సౌరభ్ సంగ్వేకర్ 2) కాంచనమాల పాండే
3) సందీప్ సెజ్వాల్ 4) శ్రీహరి నటరాజ్

32. 2017, నవంబర్ 8 నుంచి 14 వరకు ఎన్నో అంతర్జాతీయ బాలల చలచిత్రోత్సవాలు హైదరాబాద్‌లో జరిగాయి?
1) 20 2) 19 3) 18 4) 21

33. 2017, నవంబర్ 20 నుంచి 28 వరకు ఎన్నో అంతర్జాతీయ చలనచిత్ర వేడుకలు గోవా రాజధాని పనాజీలో నిర్వహించారు?
1) 47 2) 48 3) 49 4) 46

34. కింది వాటిలో 2017లో ప్రియాంక చోప్రా అందుకున్న అవార్డు?
1) మదర్ థెరిస్సా 2) ఎంఎస్ స్వామినాథన్
3) దీన్ దయాళ్ యోజన అవార్డు
4) యునిసెఫ్ అవార్డు

35. కింది వాటిలో చెన్నై నగరంతో సంబంధం ఉన్న అంశం ?
1) ఎముకల బ్యాంకు ప్రధాన కార్యాలయం
2) మూత్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం
3) చర్మ బ్యాంకు ప్రధాన కార్యాలయం 4) పైవన్నీ

36. దేశంలో తొలి సిమెంట్ కర్మాగారాన్ని 1905లో ఏ నగరంలో నిర్మించారు?
1) మైసూరు 2) ముంబై 3) చెన్నై 4) రాంచీ

37. కింది వాటిలో సరికాని దానిని గుర్తించండి?
1) హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్- ఆచార్య దేవ్‌వ్రత్
2) మణిపూర్ గవర్నర్- నజ్మాహెప్తుల్లా
3) తమిళనాడు- బన్వర్‌లాల్ పురోహిత్
4) జమ్ముకశ్మీర్- ఓం ప్రకాశ్ కోహ్లీ



38. ఇప్పటి వరకు ఎంత మంది మహిళలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు?
1) 14 2) 15 3) 16 4) 17

39. కింది ఏ రాష్ట్రంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రిగా మహిళ పనిచేయలేదు?
1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
3) బీహార్ 4) తమిళనాడు

40. 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం కేసులో ఎంపీ కనిమొళి, కేంద్ర మాజీ మంత్రి ఏ రాజాను నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు?
1) పాటియాల 2) మద్రాస్
3) ఢిల్లీ 4) పాట్నా

41. కింది వాటిలో ఆదర్శ సొసైటీ కుంభకోణం ఏ రాష్ట్రానికి సంబంధించినది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా

42. తమిళనాడు రాష్ట్రం ఆర్కేనగర్ ఉపఎన్నికల్లో దినకరణ్ ఏ గుర్తుపై విజయం సాధించాడు?
1) ఈల 2) టోపీ 3) ఫ్యాన్ 4) సైకిల్

43. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సోనియాగాంధీ ఎన్నేండ్లపాటు పనిచేశారు?
1) 18 2) 19 3) 20 4) 21

44. ఏ రోజున భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు స్వీకరించారు
1) డిసెంబర్ 19 2) డిసెంబర్ 20
3) డిసెంబర్ 16 4) డిసెంబర్ 21

సమాధానాలు

1-4	2-1	3-3	4-2	5-2	6-1
7-1	8-4	9-3	10-4	11-1	12-1
13-1	14-3	15-2	16-4	17-4	18-1
19-4	20-4	21-4	22-4	23-3	24-1
25-4	26-3	27-3	28-1	29-2	30-2
31-2	32-1	33-2	34-1	35-4	36-3
37-4	38-3	39-1	40-1	41-1	42-2
43-2	44-3	45-1	46-1	47-2	48-2
49-1	50-1.				

విజ్‌డం 'టీఎస్‌పీఎస్సీ' బుక్స్

పుస్తక పరిచయం



టీఎస్‌పీఎస్సీ నిర్వహించే గ్రూప్స్, ఇతర పోటీపరీక్షల కోసం విజ్‌డం పబ్లికేషన్స్ పలు పుస్తకాలను విడుదల చేసింది. తెలంగాణ జాగ్రఫీ (31 జిల్లాల సమగ్ర సమాచారం), సమాజం, సంస్కృతి, వారసత్వ సంపద, కళలు, సాహిత్యం, రాష్ట్ర, కేంద్ర పథకాలు, విధానాలు అనే బుక్స్‌ను పీఎస్సీ సిలబస్ ప్రకారం రూపొందించారు. ఆయా పరీక్షల సిలబస్‌ను సులువుగా ప్రిపేర్ అయ్యేలా బుక్స్‌ను రూపొందించారు.
పుస్తకాల కోసం: 9291403205.

యాజమాన్య పద్ధతిలో విత్తనోత్పత్తి చేపట్టాలి

మండల వ్యవసాయాధికారి సుబ్బూరు సుజాత

మోటకొండూర్ : బతుకమ్మ (జెజీఎల్–18048) వరి వంగడాల విత్తన ఉత్పత్తిని రైతులు యాజమాన్య పద్ధతిలో చేపట్టాలని మండల వ్యవసాయాధికారి సుబ్బూరు సుజాత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు భూమండ్ల ఐలయ్య వ్యవసాయ క్షేత్రంలో గ్రామ విత్తన పథకం కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 25 మంది రైతుకు ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ వరి వంగడాలను అందజేశామన్నారు. 25 మంది రైతులు ఉత్పత్తి చేసిన వరి వంగడాలను వచ్చే ఏడాది స్థానికంగా ఉన్న రైతులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రైతు విత్తనోత్పత్తి చేసేటప్పుడు ఖచ్చితంగా విత్తన శుద్ధి, వరి మొక్కల మధ్య ప్రతి రెండు మీటర్లకు 20 సె.మీటర్ల ఖాళీ బాటలు వదిలేయ్యాలన్నారు. రబీలో ఉత్తర, దక్షిణ ప్రాంతంలో ఖాళీ బాటలు ఉండేలా రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో వరి విత్తనాలు ఎలా వేయాలి తదితర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో ప్రణయ్‌రెడ్డి, రమేశ్, రైతు సమన్వయ సమితి మండల కో–ఆర్డినేటర్ భూమండ్ల ఐలయ్య, గ్రామ కో–ఆర్డినేటర్ రాణువ నర్సింహారావు, కొంతం అంజిరెడ్డి, సింగిరెడ్డి నర్సిరెడ్డి, భూమండ్ల సుధీర్, కొల్లూరి యాదగిరి, పన్నాల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



గ్రామ విత్తన పథకం కార్యక్రమంలో పాల్గొన్న వ్యవయాధికారి సుబ్బూరు సుజాత

ప్రభుత్వ విప్‌నకు వినతిపత్రం అందజేత

మోటకొండూర్ : చామాపూర్‌లోని ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ సరఫరా కావడం లేదని, వెంటనే విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని చామాపూర్ సర్పంచ్ ఏనుగు మాధవీచంద్రారెడ్డి, ఎంపీటీసీ ఏనుగు అంజిరెడ్డి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని కోరుతూ.. శనివారం హైదరాబాద్ తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఉన్నా కరెంట్ సరఫరా కావడం లేదన్నారు. దీంతో అక్కడి ప్రాంతం వాసులు తీవ్ర ఇబ్బందులు పడున్నారని ప్రభుత్వ విప్‌నకు తెలిపామన్నారు. వెంటనే స్పందించిన ఆమె విద్యుత్ శాఖ జిల్లా అధికారులతో ఫోన్‌లో పరిస్థితిని వివరించారు. వెంటనే సమస్యను అధిగమంచి విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో చామాపూర్ గ్రామస్తులు పాశం కృష్ణారెడ్డి, అంతటి మధు, అంతటి ఉపేందర్ ఉన్నారు.



ప్రభుత్వ విప్‌నకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఎస్సై అశోక్ కుమార్‌కు సీఐగా పదోన్నతి

మోటకొండూర్ : మోటకొండూర్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అశోక్ కుమార్‌కు ఇంటెలిజెన్స్ సీఐగా పదోన్నతి కల్పిస్తూ శనివారం పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐగా పదోన్నతి పొందిన అశోక్‌కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సహకరించిన మోటకొండూర్ మండల ప్రజలు, తోటి పోలీస్ సిబ్బందిలకు కృతజ్ఞతలు తెలిపారు. సీఐగా పదోన్నతి పొందడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. నాకు పదోన్నతికి సహకరించిన పోలీస్ ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదోన్నతి పొందిన అశోక్ కుమార్‌కు మండల మీడియా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.



అశోక్ కుమార్

ఆలేరు తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఆకవరం


ఆలేరు రూరల్ : డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతులు పొందిన ఆలేరు తహసీల్దార్ మేకల విజయ కుమారిని శనివారం టీఆర్ఎస్ మండల పార్టీ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలేరు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన విజయకుమారి, డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆకవరం మోహన్ రావు, కోటగిరి ఆంజనేయులు, సరాబు సంతోశ్, దూడం మధు, గంపల విజయ్, మేకల నరేశ్, పల్లె సంతోశ్, ఎర్రోజు రాజు, చొప్పదండి పూర్ణచందర్, పటేల్ వంశీరెడ్డి తదితరులు ఉన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

ఆత్మకూరు(ఎం): నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సత్యానారాయణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు యతీశ్వర్, కాశీనాథ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

బొమ్మలరామారం : పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నాడని టీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యాన్ని కాపాడుతూ వారి కుటుంబాలకు ఆర్థిక అండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారన్నారు. టీఆర్ఎస్ పాలనలో అర్హులైన పేదలందరికీ న్యాయం జరుగుతున్నదన్నారు. గత పాలకులు ఏనాడు పేదలను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కానీ నేడు సీఎం కేసీఆర్ పాలనకు రాష్ట్ర ప్రజలందరూ బ్రహ్మారథం పడుతున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తురంరదన్నారు. అనంతరం మండలంలోని ఫక్కీర్‌గూడెం గ్రామానికి చెందిన సప్పడి వేమారెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 60 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేడబోయిన శశికళాగణేష్, ఉపసర్పంచ్ మోటె రమేశ్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పైళ్ల లక్ష్మారెడ్డి, బోయిని నర్సింహ, నాయకులు ముడుగుల కుమార్, మేడబోయిన రాజు, ఆనంద్‌గౌడ్, గణేశ్, నరేశ్, శంకర్ ఉన్నారు.



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయాలి

తుర్కపల్లి : గ్రామాల్లో 100 శాతం మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడె సాధ్యమవుతుందన్నారు. రానున్న 3వ విడుత హరిత హారం కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామాల్లో మొక్కలు నాటే ప్రాంతాలను గుర్తించడంతో పాటు ఎన్ని మొక్కలు అవరసమవుతాయే అధికారులు జాబితాలో సూచించాలన్నారు. ఉపాధిహామీ నిధులు గ్రామాల్లో సక్రమంగా వినియోగించుకునేందుకు ప్రక్క ప్రణాళికతో ముందుకు నడువాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ బోరెడ్డి జ్యోతీఅయోధ్యరెడ్డి, ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, డీసీసీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, వైస్.ఎంపీపీ పలుగుల ఉమారాణి, కో–ఆప్షన్ ఎండి.యాకుబ్, ఎంపీటీసీలు తలారిశ్రీను, రఘురాములు, అరుణ, లక్ష్మి, బద్దునాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదుగాలి

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదుగాలని, ప్రభుత్వ పథకాలను పేద ఆర్యవైశ్యులకు వర్తింప చేయాలని రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు బెజగం సంతోశ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సురేంద్రపురిలోని నిత్యాన్నదాన సంఘంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నువ్వుల రమేశ్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండల ఆర్యవైశ్య సంఘం సమావేశం జరిగింది. అనంతరం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోకల రవీందర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శిగా చందా సాయిబాబాగుప్తా, కోశాధికారిగా పంతంగి చంద్రశేఖర్‌గుప్తాను ఎన్నుకున్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా బెలిదె అశోక్, ప్రధాన కార్యదర్శిగా పోకల కృష్ణ, కోశాధికారిగా నంగునూరి బాలరాజులను ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖ అధ్యాత్మికవేత్త, దేవి ఉపాసకులు వంగపల్లి అంజయ్యస్వామి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరుకుల వెంకన్న, ఎలకంటి బాలేశ్ తదితరులు పాల్గొన్నారు.



రవీందర్‌గుప్తాను సన్మానిస్తున్న ఏవీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి అంజయ్యగుప్తా

జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీరుమల్లు

ఆలేరు రూరల్ : ఒగ్గు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆలేరుకు చెందిన మల్లెల బీరుమల్లును నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నారి మల్లేశ్ శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బీరుమల్లు మాట్లాడుతూ కళాకారుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.



బీరుమల్లు

రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ మిషన్లు పంపిణీ

రాజాపేట : రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ మిషన్లు శనివారం స్థానిక తహసీల్దార్ కార్యలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంమ్మూర్తి మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో సరుకులను సక్రమంగా అందించేందుకు బయోమెట్రిక్ మిషన్లు ఉపయోగపడుతాయన్నారు. నూతన సంవత్సరం నుంచి బయోమెట్రిక్ మిషన్ల ద్వారా సరుకులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆధార్‌కార్డు నమోదు, వేలి ముద్రలతో సరుకులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివగణేశ్, శివాజీ, సత్యనారాయణ, డీలర్లు ఉన్నారు.



బయోమెట్రిక్ మిషన్లు పంపిణీ చేస్తున్న రెవెన్యూ అధికారులు

ఆలేరు మండలాభివృద్ధికి నిధులు మంజూరు

ఆలేరు రూరల్ : అభివృద్ధిలో ఆలేరును అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, తన స్వంత నిధుల నుంచి రూ. 23 లక్షలు మంజూరు చేశారని టీఆర్ఎస్ రైతువిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఆలేరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గుండ్లగూడెంలోని పాల సంఘం భవనానికి రూ. 3 లక్షలు, ఆలేరులోని పాల సంఘం భవన ప్రహారికి రూ. 3 లక్షలు, మందనపల్లిలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 4 లక్షలు, కొల్లూరులోని కమ్యూనిటీహాల్‌కు రూ. 4 లక్షలు, తూర్పుగూడెం ఎస్సీ కాలనీలోని సీసీ రోడ్డుకు రూ. 4 లక్షలు, కొలనుపాకలో అసంపూర్తిగా ఉన్న యువజన భవనానికి రూ. 2.5 లక్షలు, బీసీ బిల్డింగ్‌కు రూ. 2.5 లక్షలు మంజూరు చేశారన్నారు.



యాదాద్రిలో నేడు..


- యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని ఉదయం 4.00 గంటలకు తెరుస్తారు.
- ఉదయం 4.00 గంటల నుంచి 4.30 వరకు సుప్రభాత సేవ నిర్వహిస్తారు.
- ఉదయం 4.30 గంటల నుంచి 5.00 వరకు బిందెతీర్థం–ఆరాధన..
- ఉదయం 5.00 గంటల నుంచి 5.30 వరకు బాలబోగం(ఆరగింపు)..
- ఉదయం 5.30 గంటల నుంచి 7.30 వరకు సర్వ దర్శనాలు..
- ఉదయం 7.30 గంటల నుంచి 8.15 వరకు నిజాభిషేకం..
- ఉదయం 8.15 నుంచి 8.45 వరకు సహస్రనామార్చన..
- ఉదయం 8.45 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు సర్వదర్శనములు..
- మధ్యాహ్నం 12.00 నుంచి 12.30 వరకు మహారాజబోగం(ఆరగింపు)..
- మధ్యాహ్నం 12.30 నుంచి 3.00 వరకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 3.00 నుంచి 4.00 వరకు ద్వారబంధనం..
- సాయంత్రం 4.00 నుంచి 5.00 వరకు ప్రత్యేక దర్శనాలు..
- సాయంత్రం 5.00 నుంచి 7.00 వరకు సర్వ దర్శనాలు..
- రాత్రి 7.00 నుంచి 7.30 వరకు తిరువారాధన..
- రాత్రి 7.30 నుంచి 8.15 వరకు సహస్రనామార్చన..
- రాత్రి 8.15 నుంచి 9.00 వరకు సర్వదర్శనాలు..
- రాత్రి 9.00 నుంచి 9.30 వరకు మహానివేదన(ఆరగింపు)..
- రాత్రి 9.30 నుంచి 9.45 వరకు శయనోత్సవం అనంతరం ద్వారబంధనం..

పాతగుట్టలో..

- ఉదయం 5 గంటలకు సుప్రభాతం..
- 5.30 గంటలకు ఆరాధన, బిందె తీర్థం..
- 6.15 గంటలకు బాలబోగము..
- 6.45 గంటలకు సర్వదర్శనాలు..
- 8 గంటలకు నిజాఅభిషేకం..
- 8.30 గంటలకు సహస్రనామార్చన..
- 9 గంటలకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 12 గంటలకు మహారాజబోగం..
- 12.30 గంటలకు సర్వదర్శనాలు..
- మ. ఒంటిగంటకు ద్వారబంధనము..
- 2 –3 గంటల వరకు ప్రత్యేక దర్శనాలు..
- 3 గంటల నుంచి సర్వ దర్శనాలు..
- 5.30 గంటలకు అలంకార సేవోత్సవం ..
- 6.45 గంటలకు ఆరాధన, సహస్రనామార్చన ..
- 7.30 గంటలకు నివేదన..
- 8 గంటలకు ద్వార బంధనము ..

– యాదగిరిగుట్ట టౌన్

మత్స్యగిరి గుట్టలో..



- వలిగొండ మండలం వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ..
- 6.00 గంటలకు స్వామి నిజాభిషేకం..
- 7 గంటలకు అర్చన కార్యక్రమాలు..
- 8.30 గంటలకు తీర్థగోష్టి..
- 9 గంటలకు దర్శనం, అర్చనలు ఆరంభం..
- 12గంటలకు మహానైవేద్యం ..
- 5గంటలకు విష్ణు సహస్ర నామ పారాయణము,
- 5.30 గంటలకు నైవేద్యం,తీర్థగోష్టి..
- 6.00 గంటలకు ద్వార బంధనాలు..

– వలిగొండ



క్యూలైన్లో వేచిఉన్న భక్తులు



బాలాలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

యాదాద్రిలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట టౌన్: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం భక్తుల సందడి నెలకొంది. పుష్కరిణి, కల్యాణ కట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరు వీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు భారులు తీరారు. దర్మ దర్శనానికి 5 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. శ్రీవారిని శనివారం సుమారు 20,000 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీ సత్యనారాయణ స్వామి సాముహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్దనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివునికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పట్టణ పోలీసుల బృందం ప్రత్యేక చర్యలు చేపట్టారు.



అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు



భక్తులకు వేణుగోపాలుడిగా దర్శనమిచ్చినశ్రీలక్ష్మీనరసింహుడు

కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు

వేణుగోపాలుడిగా... శ్రీలక్ష్మీనరసింహుడు

కోలాహలంగా ప్రబంధ పారాయణాలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, నమస్తేతెలంగాణ : శ్రీలక్ష్మీనరసింహస్వామివారి అధ్యయనోత్సవాలల్లో భాగంగా శ్రీవారు శనివారం ఉదయం వేణుగోపాలస్వామిగా, రాత్రి గోవర్ధనగిరిధారిగా భక్తులకు దర్శనమిచ్చారు. విశ్వశాంతి లోకకల్యాణార్థం నిర్వహించే ఉత్సవాల్లో దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కోసం ఆయా కాలాల్లో భక్తులను కాపాడేందుకు ఆవిర్భవించిన అవతారవిశేషాలను వివరించేందుకు నాటి అవతార అలంకార రూపాలను నృసింహుడి సన్నిధిలో భక్తులకు కనువిందు చేసేలా అలంకరణ చేశారు. ప్రధానార్చకుడు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు అలంకార వైభవ వివరణ చేశారు. గోపకులంలో గోవర్ధనగిరిని ఎత్తి నందగోకులాన్ని రక్షించిన విధానం గురించి వివరించారు. ఆలయ ఈవో గీత, అనువంశికధర్మకర్త బి. నర్సింహామూర్తి, ఏఈవోలు చంద్రశేఖర్, వేముల రామ్మోహన్, మేడి శివకుమార్, జూశెట్టి కృష్ణ, సంద్ర మల్లేశ్, వేముల వెంకటేశ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శనివారం సాయంత్రం శ్రీవారి ఆలయంలో దివ్య ప్రబంధ పారాయణములు పారాయణీకులచే నిర్వహించారు. శ్రీవారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

గోవర్ధనగిరిధారి అలంకారం ప్రాధాన్యం...

శ్రీకృష్ణ భగవానుడి లీలలల్లోకెల్ల అపూర్వమైనదిగా గోవర్ధన ఉద్ధరణ లీలగా పేర్కొంటారు. ఏడు సంవత్సరాల వయస్సులో ఈ గోవర్ధన పూజ ఒక అపూర్వమైన ధ్యాన విశేషం. అహంకారానికి ప్రతీక అయిన ఇంద్రుడు రేపల్లెలో తనకు ఆరాధనలు చేయకుండా.. పర్వతాలు, రాళ్లు, రప్పలకు పూజలు చేస్తున్న శ్రీకృష్ణ భగవానుడిని చూచి ఆగ్రహిస్తాడు. దీంతో బృందావనంలో గోవర్ధనగిరి పర్వతం వద్ద కృష్ణపరమాత్మ నిర్వహించూ గోపోత్సవం తిలకించుటకు రేపల్లె ప్రజలు చేరుకోగా ఇంద్రుడు రాళ్ల వర్షం కురిపిస్తాడు. భయభ్రాంతులైన ప్రజలను రక్షించడానికి ఇంద్రుడి గర్వాన్ని తొలగించేందుకు శ్రీకృష్ణ భగవానుడు ఒక చేతిలో గోవర్ధన పర్వతాన్ని ఎత్తి అందరిని రక్షిస్తాడు. ఏడు రోజులు కుండపోతగా ఇంద్రుడు కురిపించిన రాళ్ల వర్షం నుంచితన భక్తులను రక్షించిన తీరు భగవానుడి ఆశ్రిత రక్షణను తెలియజేస్తుంది. భగవానుడు కామ, క్రోదాలను జయించే ప్రక్రియను చూపించిన తీరు గమనార్హం.



వేణుగోపాలుడి అలంకరణలో లక్ష్మీనరసింహుడు

గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

చౌటుప్పల్ రూరల్: గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని తంగడపల్లి సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి అన్నారు. శనివారం మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద మంజూరైన నిధులతో చేపట్టిన శ్మశానవాటిక పనులు, స్వచ్ఛభారత్ మిషన్ కింద మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణా పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీపీ బట్టపోతు కరుణరాములు, పంచాయతీ కార్యదర్శి రాజేశ్‌గౌడ్, ఉప సర్పంచ్ అరిగే కిష్టయ్య, వార్డు సభ్యులు బొడ్డు ముత్యంగౌడ్, శ్యామకూర యాదయ్య, యు.లావణ్య, ఎ.మానస, ఉపాధిహామీ పథకం క్లస్టర్ ఇంజినీర్ వినోద్, సిబ్బంది శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

రికారుల ప్రక్షాళన చివరి రోజు గ్రామ సభ

సంస్థాన్‌నారాయణపురం: మండల పరిధిలోని గుజ్జ గ్రామంలో శనివారం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చివరి గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీనివాస్ కుమార్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో సరిచేసిన 1(బీ) ఫారాలను గ్రామ పంచాయతీ గోడలకు అంటిస్తామన్నారు. రైతులు తమ భూముల వివరాలను సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం, సర్పంచ్ చిన్నం వినోద, వీఆర్వో విష్ణు, వీఆర్‌ఏ వెంకటేశం, రైతులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం: మండలపరిధిలోని పలు పాఠశాలల్లో 2018 నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కెక్‌లు కట్‌చేసి నూతన సంవత్సర శుభాక్షాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలకు 'భగీరథ' నీళ్లు



బీబీనగర్ మండలం భట్టుగూడెం అంగన్‌వాడీ కేంద్రం

- ప్రభుత్వ కార్యాలయాలకూ సరఫరా
- కార్యరూపం దాలుస్తున్న సీఎం కేసీఆర్ మాటలు
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు

యాదాద్రిభువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : ఇంటింటికి తాగునీరు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టింది. పనులు చివరి దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది నుంచి నల్లాల ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలకు భగీరథ నీటిని అందించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో 864 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. కేంద్రాలకు వచ్చే పిల్లలు ఇంటి నుంచే నీటిని తెచ్చుకుంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నల్లాల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకూ నీటిని సరఫరా చేయనుండడంతో పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు తాగునీటి వ్యథ తీరనుంది. అందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఇంటింటికీ రక్షిత తాగునీటి సదుపాయం కల్పిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మాటలు కార్యరూపం దాలుస్తున్నాయి. ఏ ఆడపడుచూ నీటి కోసం బిందెతో బయటకు రావద్దనే ఆయన సంకల్పం నెరవేరుతున్నది. ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి, ప్రభుత్వ కార్యాలయానికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రాధాన్యం..

ప్రతి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు రక్షిత తాగునీటిని సరఫరా చేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ సూచించారు. తాగునీటి సదుపాయం కేంద్రాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ప్రాజెక్టు డైరెక్టర్ శారదను కోరారు. జిల్లాలో 864 అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. ఇందులో 809 ప్రధాన, 55 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో చాలావరకు ప్రభుత్వ భవనాలు ఉండగా మరికొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. చాలా కేంద్రాల్లో నీటి సదుపాయం లేక చిన్నారులు, మహిళలు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రానికి వచ్చేటప్పుడే బాటిళ్లలో తాగునీటిని తెచ్చుకుంటున్నారు. దీనిని గమనించిన కలెక్టర్ ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి తాగునీటిని సరఫరా చేసేందుకు వీలుగా మిషన్ భగీరథ పథకంలో భాగంగా అవకాశం కల్పించాలని సంకల్పించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అధికారుల సమావేశంలో నల్లా కనెక్షన్ల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

నల్లా కనెక్షన్..

గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు వీలుగా అన్ని శాఖల అధికారులు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ మొదలు పశు వైద్యం, ఆరోగ్యశాఖలకు మండల కేంద్రంలో ఉండే పది రకాల ప్రభుత్వ భవనాలకు, డివిజన్ కేంద్రంలో ఉండే 20 నుంచి 30 ప్రభుత్వ కార్యాలయాలకు తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో కనీసం 300 ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నట్లు అంచనా. అంటే అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలకు తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు.

ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం...



చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు రక్షిత తాగునీటి సౌకర్యం లేనందున ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నందున.. అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా నీటి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. త్వరలోనే ప్రతిపాదనలు పూర్తి చేసి కలెక్టర్‌కు పంపిస్తాం.

-శారద, ప్రాజెక్టు డైరెక్టర్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి

తిప్పలు తప్పుతాయి..



కేంద్రాలకు వచ్చే చిన్న పిల్లలకు, గర్భిణులకు తాగునీరు ఇవ్వాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. పలు మార్లు స్థానిక ప్రజా ప్రతినిధులకు చెప్పినా ఫలితం లేదు. అంతేకాకుండా స్వచ్ఛమైన నీరు తీసుకురావాలంటే సెంటర్ నుంచి చాలా దూరం వెళ్లాలి. సీఎం కేసీఆర్ ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి మిషన్ భగీరథ నీళ్లు అందిస్తానని చెప్పడం చాలా సంతోషంగా ఉంది. పైపుల ద్వారా నేరుగా అంగన్‌వాడీ కేంద్రాలకు నీటి సరఫరా అభినందనీయం.

-పంతుల శోభ, అంగన్ వాడీ టీచర్, చాడ, మోటకొండూర్

డిండి ఎత్తిపోతలతో..

ఫ్లోరైడ్‌కు చరమగీతం

- కాంగ్రెస్ నేతలవి అవకాశవాద రాజకీయాలు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం.. జానా, ఉత్తమ్‌లకు సవాల్
- జనవరిలోనే పూర్తిస్థాయిలో భూసేకరణ పరిహారం చెల్లింపులు
- పోగిళ్ల, నంబాపురం లిఫ్టుల ఏర్పాటుకు హామీ
- కాంగ్రెస్‌పై మూకుమ్మడిగా మంత్రులు హరీశ్, నాయిని, జగదీష్‌రెడ్డి ఫైర్
- దేవరకొండ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి శ్రీకారం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, వేదికపై హోం మంత్రి నాయిని, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ గుత్తా, జడ్పీచైర్మన్ బాలూనాయక్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బండా నరేందర్‌రెడ్డి తదితరులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : ప్రతి చుక్క వాన నీటిని ఒడిసి పట్టి సాగు, తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళ్తోందని భారీ నీటి పారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కొండమల్లేపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం నిర్వహించిన సభలో మాట్లాడారు. దేవరకొండ ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్యను శాశ్వతంగా పారదోలేందుకు సీఎం కేసీఆర్ రూ.6,500 కోట్లతో డిండి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారని చెప్పారు. అయితే డిండి ఎత్తిపోతలకు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీరివ్వనీయకుండా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. ఈ విషయమై జిల్లాకు చెందిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి, కోమటిరెడ్డి, పద్మావతిలు ఏ రోజు కూడా ఎత్తిపోతల నీటిపై మాట్లాడలేదని అన్నారు. వారు ఫ్లోరైడ్ ప్రాంతమైన దేవరకొండకు నీళ్లు కావాలని అడగలేకపోయారని విమర్శించారు. సాదా బైనామా కింద ఒక్క రూపాయి ఫీజు లేకుండా ప్రభుత్వం రైతులకు పట్టాలను అందజేస్తోందన్నారు. ప్రతి ఎకరాకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.8వేలు ఇచ్చేందుకు సంకల్పించిన సీఎం కేసీఆర్ భూరికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. జిల్లాలో 9,37,620 ఎకరాల భూమిని ఎలాంటి సమస్యలు లేకుండా ప్రక్షాళన చేయడంతో 3,71,631 రైతులకు భూ సమస్యల నుంచి విముక్తి కలిగిందన్నారు. నల్లగొండ జిల్లాలో త్వరలో బత్తాయి, నిమ్మ, దొండ మార్కెట్లను అందుబాటులోకి తెస్తామన్నారు. విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ కరువు పరిస్థితుల నేపథ్యంలో దేవరకొండ గిరిజనులు బిడ్డలను అమ్ముకునే పరిస్థితి వచ్చిందని, ఈ ప్రాంత పరిస్థితులను పూర్తిగా మార్చివేసేందుకు ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. పార్టీలకతీతంగా సీఎం కేసీఆర్ అన్ని ప్రాంతాలకు సమ ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి చేస్తుంటే కాంగ్రెస్ నేతలు క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీఆర్‌ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు ఎన్ని నిధులు కేటాయించామో, అదే స్థాయిలో ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాలకు కూడా అంతే కేటాయించినట్లు వివరించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి మంత్రులుగా ఉన్న సమయంలో వారి సొంత నియోజకవర్గాలకు ఖర్చు చేసిన నిధుల కంటే టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎక్కువ నిధులు ఖర్చు చేశామన్నారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వ్యతిరేకించే పద్ధతులను కాంగ్రెస్ నేతలు మానుకోవాలని హితవు పలికారు. జానారెడ్డి డిండి ఎత్తిపోతల కంటే ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకే అత్యధిక ప్రాధాన్యమిచ్చారని అన్నారు. ఉత్తర తెలంగాణకు సమానంగా దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ, అచ్చంపేట ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, గువ్వల బాలరాజు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బాలూనాయక్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జాయింట్ కలెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఆర్డీఓ లింగ్యానాయక్, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం, ఎంపీపీలు మేకల శ్రీనివాస్‌యాదవ్, హరినాయక్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, దేవరకొండ నగర పంచాయతీ చైర్మన్ మంజ్యానాయక్, వైస్ చైర్మన్ నలగాసు జాన్‌యాదవ్, నాయకులు కేతావత్ లాలూనాయక్, తేరా గోవర్ధన్‌రెడ్డి, రాంబాబు నాయక్, కేసాని లింగారెడ్డి, దస్రునాయక్, అందుగుల ముత్యాలు, ఎంఏ సిరాజ్‌ఖాన్, ఏవీ రెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, హన్మంతు వెంకటేష్‌గౌడ్, టీవీఎన్ రెడ్డి, మారుపాకుల సురేష్ గౌడ్, శిరందాసు కృష్ణయ్య, పస్నూరి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ వద్దే మంత్రి హరీశ్‌రావు సమీక్ష

డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పర్యటన సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ప్రాజెక్టు వద్దే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సానుకూల నిర్ణయాలు ప్రకటించారు. రూ.470కోట్లతో చేపడుతున్న రిజర్వాయర్ పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం.. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులపై అధికారులతో సమీక్షించారు. వచ్చే జూన్, జూలై నాటికి రిజర్వాయర్‌లో 4టీఎంసీల నీటిని నిల్వ చేసేలా పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే పెండ్లిపాకల రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో జాప్యమవుతుందని అన్నారు. కాంట్రాక్టర్‌కు ఫైనల్ నోటీసు జారీ చేశామని, వారం రోజుల్లో పనులు వేగవంతం చేయని పక్షంలో కాంట్రాక్టును రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలుస్తామన్నారు. ముంపు ఆవాసాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్, జడ్పీ చైర్మన్ బాలూనాయక్‌లు మంత్రికి విజ్ఞప్తి చేయగా మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించారు. పెండ్లిపాకల రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న ఆవాసాలతో పాటు, నక్కలగండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న మోత్యా తండాను ఆర్అండ్ఆర్‌లో చేర్చి పునరావాస సాయం అందించేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి గిరిజనులకు సంబంధించిన వేల ఎకరాలకు సాగు నీరందించే పొగిళ్ల, నంబాపురం లిఫ్టులను ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద చేపట్టేందుకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

హామీలు నెరవేరుస్తాం

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి

సీసీ రోడ్లకు రూ. 16 లక్షలు, యూత్ బిల్డింగ్‌కు రూ. 4లక్షలు మంజూరు

మోటకొండూర్: 'మోటకొండూర్, ఇక్కుర్తి, అమ్మనబోలు గ్రామాల్లో సీసీరోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చాం... నిధులు మంజూరుచేసి హామీని నెరవేర్చాం... మండలాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తాం' అని టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రామలింగేశ్వరాలయంలో సొంత ఖర్చులతో చేపట్టిన అభివద్ధి పనులను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో యూత్ బిల్డింగ్ పునరుద్ధరణకు ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 4 లక్షలు, మోటకొండూర్, గిరబోయిన గూడెం, ఇక్కుర్తి, అమ్మనబోలులో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.16 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మండల కేంద్రంలో వడ్డెర సంఘం భవనానికి త్వరలో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. మండలాభివృద్ధికి ఎన్ని నిధులైనా మంజూరు చేయిస్తామని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మదర్ డైయిరీ డైరక్టర్ కళ్లెపల్లి శ్రీశైలం, ఎంపీటీసీలు బుగ్గ పర్వతాలు, ఎగ్గిడి బాలమ్మబాలయ్య, సర్పంచ్ కొంతం లక్ష్మీమోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ భూమండ్ల ఐలయ్య, టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు సిరబోయిన నర్సింగ్ యాదవ్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, కొంతం అంజిరెడ్డి, రాణువ నర్సింహారావు, కొల్లూరి యాదగిరి, ఏదుళ్ల సురేందర్‌రెడ్డి, పన్నాల బుచ్చిరెడ్డి, పైళ్ల బంగారురెడ్డి, మోకాళ్ల అనంతరెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ బురాన్ తదితరులు పాల్గొన్నారు.

స్లాబ్ కల్వర్టు పనుల పరిశీలన...

మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న స్లాబ్ కల్వర్టు పనులను టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి శనివారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 2.37 కోట్లతో ఊర చెరువును అభివృద్ధి చేశామన్నారు. వాహనాల రాకపోకలు ఇబ్బందులు తలెత్తకుండా చెరువు అలుగు నీళ్లు వెళ్లే కత్వాపై ఊరి మధ్యలో ఉన్న కల్వార్టుల ఎత్తు పెంచి సైడ్‌వాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. చెరువులోకి నీళ్లువచ్చే కత్వాను సైతం పునరుద్ధరించామన్నారు. చెరువు అభివృద్ధి చేయడంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎల్లప్ప, భూమండ్ల సుధీర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వంగపల్లి అశోక్, గ్రామశాఖ అధ్యక్షుడు రేగు అశోక్, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు బొలగాని మోహన్‌గౌడ్, బొట్ల పాండు, నాయకులు భూమండ్ల బీరయ్య, రేగు చంద్రశేఖర్, మధు, పైళ్ల రంగారెడ్డి, ఆరేగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గాజుల మల్లేష్, గాజుల ఎల్లేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కల్వర్టు పనులను పరిశీలిస్తున్న టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడిమహేందర్‌రెడ్డి

అభివృద్ధిలో ఆలేరును అగ్రగామిగా నిలుపుతాం...

యాదగిరిగుట్ట టౌన్: రాష్ట్రంలోనే ఆలేరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపడానికి కృషి చేస్తున్నామని టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపడానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి టీఆర్ఎస్ హయాంలో జరుగుతున్నదన్నారు. నియోజవర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు నిధుల నుంచి రూ.22.50 లక్షలు కేటాయించేలా ప్రభుత్వ విప్ కృషిచేశారన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

పలు గ్రామాలకు నిధుల కేటాయింపు...

రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు నిధుల నుంచి యాదగిరిగుట్ట మండలంలోని చొల్లేరులో యూత్ భవనానికి రూ.5లక్షలు, రాళ్లజనగాం రజక సంఘం భవనానికి రూ.5లక్షలు, రాజాపేట మండలంలోని దూదివెంకటాపురం కురుమ సంఘం భవనానికి రూ.5లక్షలు, బొమ్మలరామారం మండలంలోని కుర్మ సంఘం భవనానికి రూ.7.5లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. సమావేశంలో టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి ఆరె యాదగిరిగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నియోజవర్గ యూత్ కన్వీనర్ గడ్డమీది రవీందర్‌గౌడ్, సర్పంచ్ బూడిద స్వామి, పట్టణ అధ్యక్షుడు కాటబత్తిని ఆంజనేయులు, నాయకులు నువ్వుల రమేశ్, వంగపల్లి అరుణ్, నరేష్, మైనార్టీ నాయకులు సయ్యద్ బాబా, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

మరో ముప్పై ఏండ్లు సీఎం కేసీఆరే...

ఆలేరు రూరల్: మరో ముప్పై ఏండ్లు తెలంగాణకు సీఎం కేసీఆరేనని టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2039 వరకు రాష్ట్రంలో కొనసాగేది టీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజారంజక పాలన చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. టీఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు వరాలిస్తున్న దేవుడు కేసీఆర్ అన్నారు. గొల్లకుర్మల అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో వారికి రాజ్యసభ, ఎమ్మెల్సీ స్థానాలిస్తాననడం బీసీల పట్ల కేసీఆర్‌కున్న అభిమానాన్ని స్పష్టం చేస్తున్నదన్నారు. గీత కార్మికులకు తాటి పన్ను, ఎక్సైజ్ శుంకాన్ని రద్దు చేస్తామని మంత్రి పద్మారావు హామీ ఇవ్వడం శుభపరిణామమన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా పాలన కొనసాగిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. గంధమల్ల, బస్వాపూర్ ప్రాజెక్టుల ద్వారా ఆలేరు నియోజకవర్గంలో లక్షాయాభైవేల ఎకరాలకు సాగునీరందిస్తామన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆకవరం మోహన్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నాయిని రాంచంద్రారెడ్డి, నాయకులు కోటగిరి ఆంజనేయులు, గుత్తా శమంతారెడ్డి, గాదె సోమిరెడ్డి, జూకంటి శంకర్, దూడం మధు, జల్లి నర్సింహులు, మదార్, చెక్కిల్ల మోహన్, డానియల్, సరాబు సంతోష్, బబ్బూరి రమేశ్, సర్పంచ్‌లు గంగుల శ్రీనివాస్, బక్క రాంప్రసాద్, మొగులగాని మల్లేషం, గంపల విజయ్, మేకల నరేశ్, సిరిపురం భాస్కర్, మొరిగాడి అశోక్, రచ్చ రాంనర్సయ్య, కడారి బాలయ్య, ఎనగందుల రామరుషి తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్‌లో మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి



ఆలేరులో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి




యాదగిరిగుట్లో విలేకరులతో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

ధర్మారాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్

అడ్డగూడూరు: పుట్టిన ఊరు కన్న తల్లిలాంటిదని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శనివారం మండలంలోని ధర్మారం గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి అందరూ కలిసిరావాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. ప్రతిఒక్కరు పరిశుభ్రతను పాటించలాన్నారు. గ్రామంలో వెయ్యిమీటర్ల మేర డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ధర్మారం నుంచి బిక్కేరు వాగు వరకు కాల్వను ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలో లింకురోడ్ల ఆధునీకరణకు కృషి చేస్తానని తెలిపారు. శాలిగౌరరం నుంచి చౌళ్లరామారం వరకు, పాటిమట్ల నుంచి లక్ష్మీదేవి కాల్వ వరకు అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి విన్నవించామని తెలిపారు. నియోజకవర్గంలోనే ధర్మారం గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతామన్నారు. అనంతరం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఎంపీడీవో ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.వెంకటనర్సయ్య, సర్పంచ్ మందుల విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ కన్నెబోయిన నాగన్న, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం దావీదు, టీఆర్ఎస్ నాయకుడు మందుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మందుల సామేలు

సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరు రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చడంలో టీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగం ముందుండాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగాల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు ప్రవీణ్‌రెడ్డి, బీజని మధుకుమార్, కూతాటి అంజన్‌కుమార్, మిట్ట అనీల్‌కుమార్, బింగి సతీష్, కేమిడి సిద్దేశ్వర్, పరిదె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మి శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI EXTREME టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

అయ్యప్ప స్వాములకు అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న మాలధారులు

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ: స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారులకు శనివారం ఎస్టీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నిరంజన్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, శ్రీకాంత్‌చారి, భాస్కర్, గోవర్ధన్‌రెడ్డి, సాయిలు, రాముగౌడ్, ఆంజనేయులు, వెంకటేశంగౌడ్, రాజేందర్‌రెడ్డి, రాజేష్, రమేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయప్ప పడిపూజ...

చౌటుప్పల్ రూరల్: మండల పరిధిలోని దేవలమ్మనాగారం ఆదిమహావిష్ణువు దేవాయంలో శనివారం అయ్యప్పస్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్వాములు మూర్తి, గణేశ్, రవ్వ సంతోష్, ఓరుగంటి నరేందర్, పందుల నగేశ్, ఓరుగంటి ధన్‌రాజ్ తదితరులు నిర్వహించారు.

విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

చౌటుప్పల్, నమస్తే తెలంగాణ: విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని టీఆర్‌ఎస్వీ మండలాధ్యక్షుడు ఒంటెద్దు లింగస్వామి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సుకు సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 560 గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. సమావేశంలో నాయకుడు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకుర్మలకు కృతజ్ఞతలు



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌యాదవ్

చౌటుప్పల్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లోని కోకాపేటలో సీఎం శంకుస్థాపన చేసిన గొల్ల, కుర్మ సంక్షేమ భవన శంకుస్థాపనకు వేలాదిగా తరలివచ్చిన గొల్ల, కుర్మల అభిమానం వెలకట్టలేనిదని గొర్రెల పెంపకందారుల సంఘం మాజీ చైర్మన్ సోమనబోయిన సుధాకర్‌యాదవ్, జేఏసీ జిల్లా చైర్మన్ గుండబోయిన అయోధ్యయాదవ్ పేర్కొన్నారు. మార్కెట్‌యార్డులో శనివారం నిర్వహించిన సంఘం మండల సమావేశంలో వారు మాట్లాడుతూ గొల్లకుర్మల సంక్షేమానికి కృషి చేస్తున్న మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, జోగు రామన్న, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గె మల్లేశంకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొత్త పర్వతాలుయాదవ్, నాయకులు బాలరాజు, వెంకటేశంయాదవ్, హరిప్రసాద్, అంజయ్య, మల్లేష్, నరేందర్, చెలమందరాజు, లింగస్వామి, నారి బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా మహాసభ

చౌటుప్పల్, నమస్తే తెలంగాణ: భువనగిరిలో ఆదివారం నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ నిర్మాణ మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కో కన్వీనర్ కొండూరి వెంకటేశం పేర్కొన్నారు. మండల కేంద్రలోని కళాశాలల్లో ప్రచారం సందర్భంగా మాట్లాడుతూ అన్ని మండలాల నుంచి సంఘం నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

అంగరంగ వైభవంగా..!

ఆదిమహావిష్ణువు ఆలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



స్వామివారు చక్రతీర్థ సేవకు ఊరేగింపుగా తరలివెళ్తున్న శ్రీవారు

చౌటుప్పల్ రూరల్: మండల పరిధిలోని దేవలమ్మనాగారం ఆదిమహావిష్ణువు దేవాలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా స్వామివారికి మహాపూర్ణాహుతి, శ్రీ చక్రతీర్థస్నానం, మహదాశీర్వచనం, అన్నదానం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు వరకాంతం జంగారెడ్డి, సర్పంచ్ వర్కాల మహేందర్‌గౌడ్, ఉపసర్పంచ్ వరకాంతం రంగారెడ్డి, నాయకులు బూడిద యుగందర్‌రెడ్డి, గట్టు సుధాకర్, తొర్పునూరి బాలరాజుగౌడ్, కొయిగూర బాబు, సుర్కంటి మోహన్‌రెడ్డి, అత్తాపురం వెంకట్‌రెడ్డి, జంగం శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం



స్వామివారి చక్రతీర్థసేవలో పాల్గొన్న భక్తులు

వృత్తిపట్ల నిబద్ధత కలిగిఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పూల రవీందర్

అడ్డగూడూరు: వృత్తిలో క్రమశిక్షణ, నిబద్ధత కలిగియుండి ఉపాధ్యాయ సంఘాలలో క్రియాశీలకంగా వ్యవహరించిన బైరెడ్డి రాంరెడ్డి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బైరెడ్డి రాంరెడ్డి పదవీ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇదే పాఠశాలలో చదివి ఇదే పాఠశాలలో వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో గవర్నర్ లైజనర్ ఆఫీసర్ విద్యాసాగర్, మండల విద్యాధికారి మన్నె అంజయ్య, మండల వైద్యాధికారి గుండాల మురళీధర్, రిటైర్డ్ ఎంపీడీవో జనార్దన్, పీఆర్టీయూ జిల్లా సెక్రటరి ఉపేందర్‌రావు ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

బజరంగ్‌దళ్ ర్యాలీ

మోత్కూరు: సనాతన భారతీయ సంస్కృతిని ప్రతిఒక్కరు గౌరవించాలని, పాశ్చాత్య మోజులో స్వధర్మాన్ని విస్మరించవద్దని బజరంగ్‌దళ్ నాయకులన్నారు. మండల కేంద్రలో శనివారం 'ఆంగ్ల సంవత్సరాది వద్దు.. అచ్చ తెలుగు ఉగాది ముద్దు' అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ మండల ప్రముఖ్ గోపి, గోరక్షదళ్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, అనిల్, సంపత్, వంశీ, నాగరాజు, అజయ్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు



టార్పాలిన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఎన్నారంలో రైతు సదస్సు

రామన్నపేట: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కక్కిరేణి ఎల్లమ్మ అనారు. మండలంలోని ఎన్నారం గ్రామంలో రైతులకు టార్పాలిన్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దేశపాక లక్ష్మినర్సు, ఏపీఎం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న సర్పంచ్‌లు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

రామన్నపేట: పేదలకు సీఎం సహాయనిధి వరమని సర్నేనిగూడెం, వెల్లంకి గ్రామాల సర్పంచ్‌లు నర్రా నర్సింహ, స్వప్న అన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు శనివారం సీఎం సహాయననిధి చెక్కులను అందజేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను ఆదుకోవడానికే ప్రభుత్వం అర్హులందరికీ సీఎం సహాయనిధి నుంచి సాయం అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, మల్లేషం, రమేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కార్యదర్శిగా గడ్డం ప్రదీప్



గడ్డం ప్రదీప్

రామన్నపేట: టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ కార్యదర్శిగా గడ్డం ప్రదీప్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టీఆర్‌ఎస్వీ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు జెట్టి శివప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మాపురం గ్రామానికి చెందిన ప్రదీప్ పార్టీలో చురుగ్గా పాల్గొన్నారని, సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కృషి చేసినారని అన్నారు. ఆయన చేసిన కృషిని గుర్తించి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు గెల్లు శ్రీనివాస్, కోమరబోయిన సైదులు, చిన్నపాక రమేశ్, ఏటెల్లి పరమేశ్, మల్లం శివ, తరుణ్, జవ్వాజి శ్రీకాంత్, కందుల హరీశ్, బొల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

సమాజ దిక్సూచీలు ఉపాధ్యాయులు

ఆలేరు రూరల్ : సమాజ దిక్సూచీలు ఉపాధ్యాయులు అని ఆలేరు ఎంపీడీవో చిలుకూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో టీపీయూఎస్ 2018 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు శ్రీనివాస్, జూకంటి శ్రీధర్, బాల్నె మధు, దూడల వెంకటేశ్, వెంకటరమణ తదితరులు ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ

రాజాపేట : విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పక పాటించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని దూదివెంకటాపురం, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు నారెడ్డి రాంరెడ్డి, భిక్షపతి, భరణి కుమార్, విశ్వరూపం, ఎస్.జ్యోతి, జి.జ్యోతి, అమృత తదితరులు ఉన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతికి

దళిత బహుజనులు తరలిరావాలి

మోటకొండూర్ : ఆలేరు పట్టణంలో బీఎస్పీ ఆధ్వర్యంలో జనవరి 3న సావిత్రీబాయి పూలే 186 వ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు, అందుచేత ఈ కార్యక్రమానికి ప్రతి దళిత బహుజనుడు తరలిరావాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి సురపంగ శ్రీకాంత్ తెలిపారు. శనివారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్యనందించి పాఠశాలలను నిర్మించిన ఘనత సావిత్రీబాయి పూలేదనన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు మంద అమర్, గంధమల్ల లింగస్వామి, నర్సింగ్ చక్రవర్తి, బోట్ల సురేశ్, పల్లెర్ల యాదగిరి, గంధమల్ల శ్రీకాంత్, మోహన్ పాల్గొన్నారు.

ప్రతి మాదిగ బిడ్డ విద్య వైపు అడుగులు వేయాలి

ఆలేరు రూరల్ : ప్రతి మాదిగ బిడ్డ విద్య వైపు అడుగులు వేయాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి చిలకమారి గణేశ్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాదిగజాతి విద్యలేకనే అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. చెప్పుకు, డప్పు కారులకు ప్రభుత్వం నెలకు రూ. 2 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. అనంతరం జనవరి 6,7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కందుల రామన్ మాదిగ, మండల అధ్యక్షుడు సంగి స్వామి, బైరపాక నాగరాజు, గ్యార నరేశ్, గంగాపురం రాములు , రమేశ్, శ్రీనివాస్, సురేందర్, హరి, శంకర్, పరశురాములు, కృష్ణ తదితరులు ఉన్నారు.

జనవరి 2 నుంచి గ్రామసభలు

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : యాదగిరిగుట్ట మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో జనవరి 2 నుంచి 6 వరకు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు యాదగిరిగుట్ట మండల పరిషత్తు అభివృద్ధి అధికారి మంగళంపల్లి సాంబశివరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జనవరి 2న గౌరాయిపల్లి, మాసాయిపేట, మహబూబ్‌పేట, సైదాపురం, చొల్లేరు, 3న సాధువెల్లి, వర్టూరు, కాచారం, రాళ్లజనగాం, పెద్దకందుకూర్, వంగపల్లి, 4న బాహుపేట, మల్లాపురం, తాళ్లగూడెం, మోటకొండూర్, జంగంపల్లి, 5న రామాజీపేట, దాతారుపల్లి, యాదగిరిగుట్ట 6న చిన్నకందుకూర్‌లో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

మండల కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం : గ్రామపంచాయతీ ఉద్యోగుల నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేశం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో ఎన్నుకున్నారు. మండల గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా షేక్ జహంగీర్, ప్రధానకార్యదర్శిగా గడ్డం శ్యామ్‌ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా గ్యార మైసయ్య, సంయుక్త కార్యదర్శి పంబాల రాజేశ్వరి, సభ్యులుగా మహ్మద్ జావేద్, ఊట్ల లక్ష్మి, మేడబోయిన వెంకటేశం, సీహెచ్ సత్యనారాయణ, గడ్డం సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నో ఏండ్లుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ వ్యవస్థను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ మోతీరాం, తుర్కపల్లి మండలాధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనర్సింహ, మైలారం యాదగిరి, రజిత, కళమ్మ, స్వరూప, మంగమ్మ, కిష్టమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

భువనగిరిఅర్బన్: మండంలోని బస్వాపురంలో టీఆర్ఎస్ మహిళా గ్రామ కమిటీని మండల అధ్యక్షురాలు దుర్గపతి చంద్రమ్మ ఆధ్వర్యంలో శనివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షురాలిగా మచ్చ లలిత, ఉపాధ్యాక్షురాలిగా అన్నపట్ల యాదమ్మ, కార్యదర్శిగా వర్రె అంజమ్మ, సహాయకార్యదర్శిగా పాముల కవిత, కోశాధికారి ఉడుత లక్ష్మి, సభ్యులు కావడి రాములమ్మ, సురుపంగ చంద్రమ్మ, మర్రి ఈశ్వరమ్మ, ఆండాలను ఎన్నుకున్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

భువనగిరిఅర్బన్: పట్టణంలోని శ్రీవాణి విశ్వ విద్యాలయంలోని విద్యార్థులు శనివారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రధానాచార్యులుగా సప్న, డీఈవోగా విజయ్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చెర్మన్ మంచికంటి వెంకటేశం, పులిమామిడి బాలకృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానాచార్యుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ యూసుపుద్దిన్ పదవీ విరమణ

భువనగిరి అర్బన్: పట్టణంలోని మున్సిపాలిటీలో 37 ఏండ్లుగా మంచి నీటి సరఫరా విభాగంలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ యూసుపుద్దిన్ పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాచమల్ల రమేశ్, ఫతే మహ్మద్, తాడూరి భిక్షపతి, పొతంశెట్టి మంజుల, నాయకులు బర్రె జహంగీర్, ఈరపాక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

'చాకలి పోరు గర్జన' విజయవంతం చేయాలి

భువనగిరి టౌన్ : హైదరాబాద్‌లో జనవరి 7న నిర్వహించనున్న చాకలి పోరు గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని రజక సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రత్నపురం పద్మ, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రాములు అన్నారు. పట్టణంలో శనివారం జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చట్టగురుగుల రఘుబాబు, నాయిని శ్రీనివాస్, సిరికొండ శివకుమార్, మర్రికుక్కల శ్రీనివాస్, సిరికొండ వెంకటేశ్, బొజ్జ వెంకటేశ్, రాచమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దొంగలపై అప్రమత్తంగా ఉండాలి





పోచంపల్లిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

సగానికి పైగా నేరాలను తగ్గించవచ్చు..



ప్రజలు అప్రమత్తంగా ఉంటే అస్సలు నేరాలు జరుగడానికి అవకాశం ఉండదు. పోలీసులు తమ పని తాము చేసుకుంటూ వెళ్తున్నా ప్రజల అజాగ్రత్త వల్ల కూడా ఎక్కువ సంఖ్యలో నేరాలు, దొంగతనాలు జరుగుతున్నాయి. సాధ్యమైనంత వరకు ప్రజలు అప్రమత్తతతో ఉంటే ఈ నేరాలు జరిగే అవకాశం ఉండదు. ప్రయాణం చేసేటప్పుడు ఆభరణాలు వేసుకోకుండా వెళ్లాలి. ఇంట్లో కూడా ఉంచకుండా వేరే చోట బ్యాకులల్లో భద్రపరుచుకోవాలి.

–కే రాఘవేందర్ గౌడ్,ఎస్సై భూదాన్‌పోచంపల్లి

భూదాన్‌పోచంపల్లి : తాళం పగులగొట్టి ఇంట్లో చోరీ... ఒంటరిగా వెళ్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ... పెళ్లికని దాచిన సొత్తు దొంగలపాలు... పంట డబ్బులు కాజేసిన దొంగలు... ఇలా రోజు అనేక వార్తలు వింటూ వరస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజానికాన్ని రక్షించేందుకు రాచకొండ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దొంగతనాలు జరుగకుండా నిఘా పెంచడంతో పాటు అవసరమైన అన్ని ప్రముఖ కూడళ్లల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇక దీంతో చేతులు దులుపుకోక ప్రజలను అప్రమత్తత చేసే పనిలో పడ్డారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలు జరుగడానికి ఆస్కారం ఉండదని గమనించి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రంలో ఈ తరహాలో ప్రచారానికి తెరలేపుతూ ప్రజలను పారాహుషార్ అంటూ అప్రమత్తత చేస్తున్నారు. సెలవులకు ఊర్లు వెలుతున్నారా అయితే జాగ్రత్త అంటూ ఈ విధంగా హెచ్చరికలు చేస్తున్నారు. ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు, డబ్బులు అధిక మొత్తంలో ఉంచుకోవద్దని, ఇంటి గేటుకు తాళం వేసి భయటకు వెళ్లినప్పుడు తాళం బయటకు కనిపించకుండా లోపలి వైపుకు తాళం ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. ఊరికి వెళ్లే ముందు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రజలంతా తమ తమ ప్రాంతాల్లో నేరాలను అరికట్టడానికి పోలీసులకు సహకరించాలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా చైన్ స్నాచర్స్, దొంగలు ఉన్నారు జాగ్రత్త అని రాచకొండ పోలీసుల పేరుతో ఈ ఫ్లెక్సీలను ప్రతి ప్రధాన కూడళ్లల్లో ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేశారు. దీంతోనైనా నేరాలను అరికట్టాలని పోలీసులు భావిస్తున్నారు.



జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడికి వినతుల వెల్లువ



రాములకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిఅర్బన్: జిల్లా పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములుకు పలువురు వినతిపత్రాలు అందజేశారు. శనివారం జిల్లాకు చెందిన పలు పార్టీల నాయకులు పలు అంశాలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని మాజీ మున్సిపల్ చెర్మన్ బర్రె జహంగీర్, జిల్లా కేంద్రంలో ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేసే విధంగా సహకరించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిలుకమారి గణేశ్, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకై కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఎంఎస్ఎఫ్ జిల్లా కో–ఆర్డినేటర్ ఇటుకల దేవేందర్ వినతిప్రతాలు అందజేశారు. ఆయా కార్యక్రమాలల్లో నాయకులు చింతల శంకర్, శ్రీనివాస్, మహేశ్, నర్సింగ్‌రావు, ఈరపాక నర్సింహ, నరేశ్, వర్దన్, గ్యాస్ చిన్న, బండారు రవివర్దన్, మంద శివ, గుండె వంశి పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ

వలిగొండ: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని రామన్నపేట సీఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండంలోని ఎదుల్లగూడెం గ్రామం వద్ద ప్రవాస భారతీయుడు సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహదపడుతాయన్నారు. విద్యార్థులు, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా సోలిపురం శ్రీకాంత్‌రెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కొంతం శ్రీనివాస్‌గౌడ్, గరిసె నర్సింహ, రిటైర్డ్ ఇరిగేషన్ నీటి పారుదల శాఖ అధికారి గూడూరి మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాసిరెడ్డి, ఏనుగు మోహన్‌రెడ్డి, ఆర్గనైజర్లు అభిరాం, చందు, శివకుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

2018 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

భువనగిరి టౌన్ : రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి శనివారం స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి రమేశ్, ప్రధానకార్యదర్శి ఇండ్ల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చిట్టెంపల్లి నర్సింహ, యాదగిరిరావు, బొమ్మగాని నాగభూషణం, ఊడుగు ఊషయ్య, గీత స్వరూపారాణి, బకన గారి జంగయ్య పాల్గొన్నారు.



ఘనంగా పెన్షనర్స్ డే

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎస్‌జీటీ లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మర్రి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల కార్యదర్శి బాణాల నాగభూషణం, గౌరవ అధ్యక్షుడు రాచకొండ సత్తయ్య, ఉపాధ్యక్షుడు సత్యం, కోశాధికారి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు



ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

భువనగిరిఅర్బన్: జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శనివారం పట్టణంలోని ఎస్వీ కాన్ఫరెన్స్‌హాల్లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రవ్వ వేణుకుమార్, ప్రధానకార్యదర్శిగా దిడ్డికాడి రాము, కోశాధికారిగా ఏశాల కృష్ణ, ఉపాధ్యక్షుడిగా భిమిడి మాధవరెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కృపానగరం ఫణిందర్, ఎండీ ఇస్మాయిల్, రవీందర్, రమేశ్, ఏశాల శారద తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

గొంగిడి మహేందర్‌రెడ్డి




వధూవరులను ఆశీర్వదిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆలేరు రూరల్ : నూతన వధూవరులను టీఆర్‌ఎస్ రైతువిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి ఆశీర్వదించారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని ప్రకాశ్‌గార్డెన్‌లో జరిగిన మంతపురి ఎంపీటీసీ మాదానీ పుష్ప పిలిప్స్‌ల కుమార్తె గుండిగ మౌనిక శర్‌దీప్ విందు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆకవరం మోహన్‌రావు, నాయిని రాంచంద్రారెడ్డి, కోటగిరి ఆంజనేయులు, బండిరాజుల శంకర్, గుత్తా శమంతా రెడ్డి, గాదె సోమిరెడ్డి, జూకంటి శంకర్, దూడం మధు, జల్లి నర్సింహులు, మోహన్, డానియల్, సరాబు సంతోష్, సర్పంచ్‌లు శ్రీనివాస్, రాంప్రసాద్, మల్లేశం, విజయ్, నరేశ్, భాస్కర్, అశోక్ తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

ప్రశాంతంగా జరుపుకోవాలి



పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాసాచార్యులు

తుర్కపల్లి : నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాసాచార్యులు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన శనివారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మద్యం సేవించి రోడ్లపైన తిరగొద్దన్నారు. నూతన వేడుకల్లో మైకులు, డీజేలు పెట్టవద్దన్నారు. హెల్మెంట్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. త్రిబుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంచి జనవరి 1 ఉదయం 6 గంటల వరకు పోలీసులు వాహనాల తనిఖీతో పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలకు సహకరించాలన్నారు. ఆయన వెంట ఎస్సై.వెంకటయ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి

పాటుపడుతున్న ప్రభుత్వం

ఆత్మకూరు(ఎం) : జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతున్నదని ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీభానుప్రకాశ్ అన్నారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంతో పాటు ప్రమాద బీమాను ప్రభుత్వం కల్పించిందన్నారు. సామాజ మార్పు కోసం జర్నలిస్టులు ముందుండాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రంగపురం మల్లేశం, తహసీల్దార్ జూలూరి నర్సింహ, ఎస్సై.కనకటి యాదగిరిగౌడ్, ఏఎస్సై.భిక్షంగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భాషబోయిన ఉప్పలయ్య, ఈవోపీఆర్డీ రాములునాయక్, అఖిల పక్షపార్టీల నాయకులు యాస లక్ష్మారెడ్డి, కోరె భిక్షపతి, రచ్చగోవర్ధన్, కె.భానుప్రకాశ్, ఉప్పల ముత్యాలు, అనంతరెడ్డి, ప్రముఖకవి మెరుగు మల్లేశం, టీఎస్‌యూటీఎఫ్, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు వెంకన్న, సత్యం, ఉదయ్, విలేకర్లు నగేశ్, పాండు, మల్లేశం, వెంకన్న, భాస్కర్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఎస్సీ బస్తీలకు సకల హంగులు

- ఎస్సీ వర్గీకరణకు కేంద్రం సానుకూలం
- లబ్ధిదారుల సంక్షేమానికి నిధులుఖర్చు చేయాలి
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు



మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు

యాదాద్రిభువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులను అర్హులైన లబ్ధిదారుల సంక్షేమానికి ఖర్చు చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు తెలిపారు. శనివారం భువనగిరి జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమై ఎస్సీ లబ్ధిదారుల అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధుల ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీనవర్గాలు సాంఘికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. గుడుంబా విక్రయాలను నిర్మూలించి రూ. 2 లక్షల ప్రభుత్వ సబ్సిడీతో ఎస్సీ, ఎస్టీలకు శాశ్వత ఉపాధి అవకాశాలు విస్తృత పర్చాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మురికివాడల్లోని ఎస్సీల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మున్సిపాలిటీ సబ్‌ప్లాన్ నిధులు కమ్యూనిటీ భవనాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన కోసం వినియోగించాలన్నారు. ఎస్సీ కాలనీల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో పాటు ప్రభుత్వం కోతల్లేని విద్యుత్ సరఫరా చేస్తున్నందున ఎస్సీ బస్తీల్లో లో-ఓల్టేజీ నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పింఛన్ల విషయంలో ఫిర్యాదులు వస్తున్నందున అర్హులకు మంజూరు చేసి ఆర్థిక సామాజిక అభివృద్ధికి పడాలని తెలిపారు. ఎస్సీలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అవసరం మేరకు స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. భూమి కొనుగోలు పథకం ద్వారా వ్యవసాయ యోగ్యమైన భూమి పంపిణీ చేసి సామాజిక దర్జా చేకూర్చాలన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా ఎస్సీల నుంచి సేకరించిన భూమికి గాను నష్టపరిహారం చెల్లించాలన్నారు. వ్యవసాయ ఆధారం కోల్పోయినందున దేవస్థాన అభివృద్ధి పనులలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ విషయంలో ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. హైదరాబాద్‌లో ఇండ్లీ, దోశలు విక్రయించే బండ్లు పెద్ద ఎత్తున వెలిసినందున చౌకధర బియ్యం పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళలపై దాడులు, ఇతర సంఘటనలు జరిగిన వెంటనే 25 శాతం ఎక్స్‌గ్రేషియా తక్షణమే అందించాలన్నారు. స్టేషన్ బెయిల్ వెంటనే ఇవ్వరాదని పోలీసు అధికారులకు సూచించారు. గ్రామాల్లో అక్కడక్కడ రెండు గ్లాసుల విధానం కొనసాగడంపై ఫిర్యాదులు వస్తున్నందున పోలీసు రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు పెరగాలని, పోష్టికాహారం అందిస్తూ ఆట పాటలతో విద్యనందించాలన్నారు. కల్యాణలక్ష్మి పథకం కింద పెళ్లికి ముందే కార్డు చూసి ప్రోత్సాహకం అందించాలని తెలిపారు. పెళ్లైన తర్వాత ఇచ్చి ప్రయోజనం లేదన్నారు. ప్రభుత్వాల ఆలోచనలకు అనుగుణంగా అధికారుల పనితీరు ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ దేవసేన మాట్లాడుతూ స్టాండప్ ఇండియా పథకానికి బ్యాంకర్ల నుంచి ఆశించిన రీతిలో స్పందన లేదన్నారు. ప్రతి బ్రాంచ్‌కు కేవలం రెండు యూనిట్లు మాత్రమే లక్ష్యంగా నిర్ధారించడం సరికాదన్నారు. ప్రాజెక్టు ప్లాను రూపొందించడం కష్టతరంగా ఉన్నందున ఔత్సాహికులకు ఈ పథకంపై అవగాహన కోసం శిక్షణ అవసరమని ఆమె వివరించారు. జిల్లాలో జనవరిలో ప్రత్యేక గ్రౌండింగ్ మేళా నిర్వహించి పలు పథకాలను గ్రౌండింగ్ కోసం అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు కమిషన్ సభ్యులకు కలెక్టర్ వివరించారు. అణగారిన వర్గాల అభివృద్ధికి అధికారులు వారధిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జేసీ రవినాయక్, డీఆర్వో మహేందర్‌రెడ్డి, డీసీపీ రామచంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీకాలనీలో పర్యటన

ఎస్సీ గ్రామాలు, బస్తీలను అన్ని హంగులతో అభివృద్ధి పర్చాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా భువనగిరి మండలం అనంతారంలోని ఎస్సీ కాలనీలో ఆయన విస్తృతంగా పర్యటించి పలు సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులతో మమేకమై ప్రభుత్వ పథకాల అమలు తీరును స్వయంగా పరిశీలించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మూడు నెలల్లోగా పూర్తి చేయాలన్నారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ప్రభుత్వం కోటి రూపాయల నిధులు కేటాయించనున్నందున వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రెవెన్యూ, సాంఘిక సంక్షేమ అధికారులకు సూచించారు. గ్రామంలో ఇటుకల ఎల్లయ్యకు ఇల్లు లేనట్లు గుర్తించి వెంటనే డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. బిట్ల దానయ్య అనేక వికలాంగుడి విజ్ఞాపనకు స్పందించి పింఛన్ మంజూరు చేయాలని తెలిపారు. గ్రామంలోని ఖాళీ స్థలాలు కబ్జాకు గురికాకుండా సర్వే చేసి హద్దులు నిర్ధారించి బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. పింఛన్లు రావడం లేదని ఎస్సీ కాలనీ మహిళల ఫిర్యాదు మేరకు వయస్సుతో నిమిత్తం లేకుండా వృద్ధాప్య పరిస్థితి, ఆర్థిక స్థితి ఆధారంగా పింఛన్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ కాలనీలో ఇంటి ఎదుట పడుకున్న వృద్ధురాలిని పింఛన్ వస్తుందా లేదా అని పలుకరించారు. గ్రామంలో లో-ఓల్టేజీ సమస్య, విద్యుత్ స్తంభాల విషయంలో సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జేసీ రవినాయక్, డీఆర్వో మహేందర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కృష్ణమూర్తి, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు

రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్ల అమలు

భువనగిరిటౌన్ : ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా భువనగిరి పట్టణానికి వచ్చిన ఆయన స్థానిక రహదారి బంగ్లాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగంలోని నిబంధనలకు లోబడే ఎస్సీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏండ్లు పూర్తయిన నేటికీ గ్రామాల్లో అంటరానితనం ఉందన్నారు. మండలంలోని తాజ్‌పూర్‌లో రెండు గ్లాసుల విధానం ఇంకా ఉందని తెలుస్తున్నదన్నారు. ప్రభుత్వాధికారులు దీనిపై ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. భూములు కోల్పోతున్న దళిత రైతులకు నష్టపరిహారం లేదా కోల్పోతున్న భూమికి సమానమైన భూమి ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిళ్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. దీని వల్ల ఫిర్యాదు దారుల విలువ తగ్గుతుందన్నారు. భువనగిరికి స్టడీ సర్కిల్ కేటాయించి ఏడాది గడుస్తున్నా పనులు చేపట్టడం లేదన్నారు. ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థుల కోసం ప్రభుత్వం రోజుకు రూ.35 రోజులు వెచ్చిస్తున్నదని దానిని రూ.100 పెంచాలని సిఫారసు చేస్తానన్నారు. సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించి ఒక్కో దళిత గ్రామంలో ఐదుగురితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి దళితుల గ్రామాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. కబ్జాకు గురవుతున్న శ్మశానవాటికలను గుర్తించి కాంపౌండ్ నిర్మించి రక్షణ కల్పించాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతారం గ్రామంలో 500 గజాల స్థలంలో అంబేద్కర్ భవన్, కల్యాణ మండపం, స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

గ్రంథాలయాల ఆధునీకరణకు చర్యలు

- యువత పుస్తకాలపై ఆసక్తి పెంచుకోవాలి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్
- భూదాన్‌పోచంపల్లి శాఖా గ్రంథాలయం పరిశీలన



విలేకరులతో మాట్లాడుతున్న జడల అమరేందర్‌గౌడ్

భూదాన్‌పోచంపల్లి : జిల్లాలోని గ్రంథాలయాల ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. జిల్లా చైర్మన్‌గా మొదటిసారి పోచంపల్లికి వచ్చిన ఆయనను గ్రంథాలయ కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రథాలయాలను పూర్తిగా విస్మరించాయన్నారు. దీంతో గ్రంథాలయాల్లో పుస్తకాలు చదలు పట్టాయన్నారు. గ్రాంథాలయాల అభివృద్ధికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. జిల్లాలోని 16 శాఖా గ్రంథాలయాలకు కేవలం ముగ్గురు లైబ్రేరియన్లు ఉన్నారన్నారు. వీలైనంత తొందరలో ఖాళీలను భర్తీ చేయాలని ఉన్నతస్థాయి అధికారులను కోరామన్నారు. గ్రామాల్లోని బుక్ డిపాజిట్ సెంటర్ల నిర్వహాణ సరిగా లేదన్నారు. వాటి బలోపేతానికి కృషి చేస్తామన్నారు. యువత ఫేస్‌బుక్, వాట్సాప్‌లు వీడి పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. గ్రథాలయ శాఖకు రావాల్సిన పన్ను 8 శాతం కూడా సరిగా అందడంలేదని, దీనిని పంచాయతీ రాజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. జిలాల్లో సుమారు రూ.1.5 కోట్లతో అధునాతన వసతులతో గ్రంథాలయ భవనం నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తన వేతనం, స్థానిక ఎమ్మెల్యే ఇచ్చే నిధులతో ప్రతి గ్రంథాలయంలో పోటీపరీక్షలకు సంబధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచుతామన్నారు. ఆత్మకూర్ శాఖా గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తి కావచ్చిందన్నారు. గ్రథాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమలంలో ఉమ్మడి జిల్లా గ్రథాలయాభివృద్ధి శాఖ కార్యదర్శి బాలమ్మ, లైబ్రేరియన్ ఎన్ఎన్ రెడ్డి, ఖమండల చైర్మన్ బైరు రామాంజనేయులుగౌడ్, జిల్లా గ్రథాలయ శాఖ డైరెక్టర్ పొలిశెట్టి అనీల్‌కుమార్, వెంకట్‌రెడ్డి, శోభ పాల్గొన్నారు.

